
**విలేకరులు కావలెను**
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994

# వజ్రభారతి

Dare to Write... Dare to fight
vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 5 | సంచిక : 107 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: శుక్రవారం 17-4-2026 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com

# చిలకలడోణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కర్ణాటక కి చెందిన 9మంది మృతి.

- చిలకలడోణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కర్ణాటక కి చెందిన 9మంది మృతి.
- రోడ్డు ప్రమాదానికి ప్రధానమైన కారణం డ్రైవర్ నిద్రమత్తె... కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పటేల్
- మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తూ మృత్యువాత పడడం చాలా బాధాకరం...
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- మరణించిన వారి కుటుంబాలకు 2 లక్షలు, గాయపడిన వారికి 50 వేలు ఇస్తామని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.
- మృత్యువాత పడిన వారిని మార్చురీలో పరామర్శించిన మంత్రులు, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే...

ఎమ్మిగనూరు మండలం, ఏప్రిల్ 16, వజ్రభారతి ( కర్నూల్ జిల్లా ఇంచార్జి పద్మావతి )





2లో



## ఈ నెల 21 నుంచి సింగపూర్‌లో పర్యటించనున్న ఏపీ మంత్రులు


- పాలన, శాంతిభద్రతలు, పర్యాటకంపై అధ్యయనం చేయనున్న బృందం
- పర్యటనపై 9 మంది మంత్రులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు
- ఉత్తమ విధానాలను గుర్తించి ఏపీలో అమలు చేయాలని సూచన

## ప్రభుత్వ పాఠశాలల పనులు ఇకపై ఎస్ఎంసీలకే...

- మపాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష
- అన్ని ప్రభుత్వ స్కూళ్లను 3 స్టార్‌కు చేర్చాలని ఆదేశం
- ప్రవేశాల పెంపునకు డోర్ టు డోర్ క్యాంపెయిన్‌కు పిలుపు
- ప్రభుత్వ కాలేజీల్లో టాపర్లకు విస్తృత ప్రచారం కల్పించాలని సూచన



2లో



# దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు,

# నాది హామీ..

- డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదు..
- పార్లమెంట్ వేదికగా ప్రధాని నరేంద్రమోడీ హామీ..
- మహిళా బిల్లు క్రెడిట్ విపక్షాలే తీసుకోండి..
- అడ్డుకుంటే మాత్రం నాకే రాజకీయ లాభం చేకూరుతుంది..
- లోక్‌సభలో ప్రధాని మోడీ ఫైర్ స్పీచ్..

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 నుంచే అమలు చేసేందుకు మోదీ సర్కారు తలపెట్టిన కీలక కసరత్తు నిర్ణాయక దశకు చేరింది. రిజర్వేషన్ల చట్టం సత్వర అమలు, అందుకు వీలుగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు2026, డీలిమిటేషన్ బిల్లు2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట (సవరణ) బిల్లు2026ను కేంద్రం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. రాజ్యాంగ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో వాటి డిమాండ్ మేరకు ఈ అంశంపై డివిజన్ (ఓటింగ్)కు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. బిల్లుకు అనుకూలంగా 251 ఓట్లు, వ్యతిరేకంగా 185 ఓట్లు వచ్చాయి. అనంతరం మూడు బిల్లులనూ కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండ్ చేసి డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల బిల్లులను ఒకేసారి పరిశీలించి ఆమోదించేందుకు అనుమతివ్వాలంటూ కేంద్ర న్యాయ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. బిల్లులు రాజ్యాంగ సవరణతో ముడిపడ్డాయి గనుక ఇందుకు



2లో


## ఏపీలో భగ్గుమన్న సూరీడు..

- నంద్యాలలో 45.1 డిగ్రీలు.. రేపు మరింత తీవ్రత!
- ఏపీలో రికార్డు స్థాయికి ఉష్ణోగ్రతలు
- నంద్యాల జిల్లాలో 45.1 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రత
- రేపు పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటే అవకాశం ఉందని అంచనా
- రాష్ట్రంలోని 85 మండలాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరిక

## డీలిమిటేషన్..

## తెలంగాణలో 26... ఏపీలో 38

- పునర్విభజన తర్వాత లోక్‌సభ స్థానాల సంఖ్య ఇదే!
- లోక్‌సభకు వెల్లడించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- దక్షిణాది రాష్ట్రాల్లో మొత్తం స్థానాల సంఖ్య 195కు
- వాటి ప్రాతినిధ్యానికి నష్టమూ ఉండదని వెల్లడి





## తేజస్వీ వ్యాఖ్యలను తిప్పికొట్టండి

- బీజేపీ నేతల తీరును ఎండగట్టండి
- మంత్రులు, ఎంపీలతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం!

2లో

## తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి: కేటీఆర్



- తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడంపై ఆగ్రహం
- తెలంగాణ ఎంపీలు మౌనంగా ఉండటమేమిటని ప్రశ్న
- ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని మండిపాటు
- తెలంగాణ వ్యతిరేకత బీజేపీకి నరనరాన నిండి ఉందన్న కేటీఆర్
- తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

2లో



## ఇజ్రాయెల్, లెబనాన్ కాల్పుల విరమణ

- పదిరోజులపాటు తాత్కాలిక ఒప్పందం
- ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- ఇప్పటికే 9 యుద్ధాలు ఆపానని, ఇది పదోదని ప్రకటన

# సింగపూర్ వెళుతున్న మంత్రులతో సీఎం చంద్రబాబు సమావేశం

ఆంధ్రప్రదేశ్‌లో పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో అత్యుత్తమ విధానాలను అమలు చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రానికి చెందిన 9 మంది మంత్రుల బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. సింగపూర్‌లోని అధునాతన పాలనా వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణ, రోడ్లు, పర్యాటక రంగాలను సమగ్రంగా అధ్యయనం చేయడమే ఈ పర్యటన యొక్క ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంత్రుల బృందంతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, జనార్దన్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సింగపూర్‌లోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అక్కడి విజయవంతమైన విధానాల్లో వేటిని ఏపీలో అమలు చేయవచ్చో గుర్తించాలని సీఎం సూచించారు. తెలుసుకున్న ఉత్తమ విధానాలను రాష్ట్రానికి తిరిగి వచ్చాక అందరితో పంచుకుని, వాటి అమలుకు కృషి చేయాలని చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్ తరహాలో అత్యుత్తమ పాలన, మౌలిక వసతులు, పర్యాటకాన్ని ఏపీలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏపీలో భగ్గుమన్న సూరీడు..

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. గురువారం నాడు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా 45.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవగా, కడప జిల్లా ఒంటిమిట్టలో 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. రాష్ట్రంలో ఎండల తీవ్రతకు ఇది అద్దం పడుతోంది. ఈ నేపథ్యంలో, రాబోయే 24 గంటల్లోనూ ఎండల తీవ్రత కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. శుక్రవారం (ఏప్రిల్ 17) కూడా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా మన్యం, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరుతో పాటు రాయలసీమ జిల్లాల్లో గరిష్ఠంగా 43 నుంచి 44.5 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. అంతేకాకుండా, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఏపీఎస్డీఎంఏ హెచ్చరించింది. మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి, పోలవరం ప్రాంతాల్లోని సుమారు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 55 మండలాల్లో సాధారణ వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లవద్దని సూచించింది. వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రభుత్వ పాఠశాలల పనులు ఇకపై ఎస్ఎంసీలకే...

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే దిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మౌలిక సదుపాయాలకు సంబంధించిన చిన్న పనులను స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు అప్పగించి వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో అమరావతిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 3 స్టార్ మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులున్న 60 పాఠశాలల్లో 5 స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. లీక్ ప్రూఫ్ భవనాలు, తాగునీరు, టాయిలెట్లు, పెయింటింగ్ వంటి పనులను ఎస్ఎంసీలకే అప్పగించాలని సూచించారు. అయితే, మోడల్ ప్రైమరీ స్కూళ్లలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను మాత్రం రాష్ట్ర పాఠశాల మౌలిక సదుపాయాల సంస్థ ద్వారానే చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లోకేష్ ఆదేశించారు. ఇందుకోసం 'డోర్ టు డోర్' క్యాంపెయిన్ నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ ఏడాది 10 శాతం అడ్మిషన్ల పెరుగుదలను లక్ష్యంగా పెట్టుకోవాలని, డ్రాపవుట్లను సున్నా స్థాయికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా ఉత్తమ మార్కులు సాధించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థులను గుర్తించి, 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో సత్కరించాలని, వారి విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి: కేటీఆర్

పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై ఏమాత్రం గౌరవంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు ఈరోజు ఎంపీ తేజస్వీ సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడలేదని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాదిమంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు.

# చిలకలడోణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కర్ణాటక కి చెందిన 9మంది మృతి.

(మొదటి పేజీ తరువాయి)



కర్ణాటక కి చెందిన 22 మంది మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి బొలెరో వాహనంలో వెళ్తూ, మంత్రాలయం మండలం, చిలకలడోణ సమీపంలో గురువారం తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో స్పాట్లో 9 మంది మృతిచెందారు. మంత్రాలయం వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఇటుగా వస్తున్న లారీ ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. ఇంకా వివరాల్లోకి వెళితే మృతులు కర్ణాటక రాష్ట్రం చిక్మంగళూర్ (డి) తరికిరీ తాలుకా ఉదయ్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మృతులు దీపిక వీణ(42), ఆమె కుమార్తె బెల్లీ(5), యశోద (60), పుట్టమ్మ (55), లాలాక్షి, మీనాక్షి, సునీల్ (40), కుమార్ (50)గా గుర్తించినట్లు మంత్రాలయం పోలీసులు తెలిపారు. మృత్యువాత పడిన వారిని పోస్టుమార్టం నిమిత్తం పోలీస్ లు ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను ఎస్పీ పరిశీలించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి ప్రధానమైన కారణం బొలెరో డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడమే అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ అన్నారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. ఎమ్మిగనూరు, కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో ఉన్న వారిని మంత్రి టీజి. భరత్, కలెక్టర్ డాక్టర్. ఏ. సిరి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎస్పీ విక్రాంత పటేల్, డి.ఎస్.పి భార్గవి, ఎమ్మార్వో, వీఆర్వో, మున్సిపల్ కమీషనర్, సిఐలు, ఎస్ఐలు, పరామర్శించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. కర్నూల్ లో రోడ్డు ప్రమాదాల నివారణ పై దృష్టి ఉంచి, ప్రత్యేక చర్యలు చేపడతామని మంత్రి, కలెక్టర్, ఎస్పీ అన్నారు. కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం తక్షణమే ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# డీలిమిటేషన్.. తెలంగాణలో 26... ఏపీలో 38

న్యూఢిల్లీ: డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం తెలంగాణలో లోక్‌సభ స్థానాల సంఖ్య 17నుంచి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 38కి పెరగనున్నట్టు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్వ్యభజనతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. గురువారం లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల చట్ట రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై జరిగిన చర్చలో అమిత్ షా ప్రసంగించారు. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందన్న ఆందోళనను ఆయన తోసిపుచ్చారు. పునర్విభజన అనంతరం ఐదు దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 129 నుంచి 50 శాతం, అంటే 195కు పెరుగుతుందని వెల్లడించారు. “దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్ల సంఖ్య తగ్గదు. పైపెచ్చు సభలో వాటి ప్రాతినిధ్యం మరింత పెరుగుతుంది”అంటూ గణాంకాలతో సహా మంత్రి వివరించారు. “మొత్తం చర్చపై కేంద్ర ప్రభుత్వం తరపున శుక్రవారం సమాధానమిస్తాను. అయితే ఒక్క విషయం మాత్రం చెప్పదలచాను. తాజాగా ప్రవేశపెట్టిన బిల్లులపై ప్రజలకు ఎలాంటి అపోహలూ వద్దు. ఈ బిల్లులతో లోక్‌సభలో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గుతుందని, ఆ ప్రాంతానికి నష్టం జరుగుతుందని పెద్ద వాదనను లేవనెత్తుతూ భ్రాంతిని వ్యాప్తి చేస్తున్నారు. దీనిపై స్పష్టత ఇవ్వదలచాను. సభ ముందున్న బిల్లుల ఆధారంగా వాస్తవాలు అందరి దృష్టికీ తెస్తాను. నియోజకవర్గాల పునర్వ్యభజనతో ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాల సంఖ్య 25నుంచి 38కు, ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 4.60 నుంచి 4.65 శాతానికి పెరుగుతాయి. తెలంగాణలో స్థానాలు 17 నుంచి 26కు, ప్రాతినిధ్యం 3.13 నుంచి 3.18కి పెరుగుతాయి. తమిళనాడులో సీట్లు 39 నుంచి 59కు, ప్రాతినిధ్యం 7.18 నుంచి 7.23 శాతానికి పెరుగుతాయి. కర్నాటకలో లోక్‌సభ స్థానాలు 28నుంచి 42కు, సభలో ప్రాతినిధ్యం 5.15 శాతం నుంచి 5.14 శాతానికి చేరతాయి. కేరళలో సీట్లు 20 నుంచి 30కి, లోక్‌సభలో ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 3.68 నుంచి 3.67 శాతానికి చేరతాయి. మొత్తమ్మీద దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాల సంఖ్య 195కు పెరుగుతుంది. లోక్‌సభలో వాటి ప్రాతినిధ్యం 23.76 శాతం నుంచి 23.97 శాతానికి పెరుగుతుందే తప్ప ఏ మాత్రమూ తగ్గదు. అలాంటప్పుడు దక్షిణాదికి అన్యాయమన్న ప్రశ్నే తలెత్తదు”అని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనతో పాటే కులగణన కూడా ఉంటుందని అమిత్ షా స్పష్టం చేశారు. “కులగణన చేపట్టాలని కేంద్రం భావించడం లేదని విపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. మోదీ ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. జనగణన రెండు దశల్లో ఉంటుంది. ప్రస్తుతం ఇళ్ల గుర్తింపు ప్రక్రియ మొదలైంది. వ్యక్తిగత డేటాను తీసుకునేటప్పుడు కులగణన అంశం కూడా వస్తుంది”అని ఆయన స్పష్టం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో అమలు కాబోదని సభకు అమిత్ షా తెలియజేశారు. “డీలిమిటేషన్ కమిషన్ నివేదికను పార్లమెంటు ఆమోదించి, రాష్ట్రపతి ముద్ర పడిన తర్వాతే అమల్లోకి వస్తుంది. ఇదంతా 2029కి ముందు జరిగే ప్రసక్తే లేదు. కనుక అప్పటిదాకా పలు రాష్ట్రాల్లో ఎన్నికలు పాత నియోజకవర్గాల ప్రాతిపదికనే జరుగుతాయి” అని చెప్పారు. లోక్‌సభలో సీట్ల సంఖ్య పెంపుపై విపక్షాల ప్రశ్నలకు బదులిస్తూ అమిత్ షా ఒక ఉదాహరణ చెప్పారు. “మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే ముందుగా మొత్తం సీట్లను 50 శాతం పెంచాలి. అప్పుడు వాటిలో 33 శాతం మహిళలకు కేటాయించినా మిగతా ఓపెన్ సీట్ల సంఖ్య యథాతథంగా ఉంటాయి.

# ఇజ్రాయెల్, లెబనాన్ కాల్పుల విరమణ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్లామాబాద్: దశాబ్దాలుగా శత్రుత్వంతో రగిలిపోయిన ఇజ్రాయెల్, లెబనాన్‌ల మధ్య ఎట్టకేలకు శాంతి పవనాలు వీచాయి. పదిరోజులపాటు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఇరుదేశాల మధ్య అమల్లోకి రానుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. భారతకాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకిరానుంది. దశాబ్దాల తర్వాత తొలిసారిగా అమెరికా వేదికగా ఇజ్రాయెల్, లెబనాన్ జరిపిన చర్చలు ఫలించాయని ట్రంప్ తన సొంత సామాజికమధ్యమం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు. “లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్‌తో, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో ఇప్పుడు చక్కటి సంభాషణ పూర్తయింది. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణకు ఇద్దరూ అంగీకరించారు. 34 ఏళ్ల తర్వాత వాషింగ్టన్ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు భేటీ అయ్యారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ డేన్ రెజీన్ కెయిన్‌లు ఇరుదేశాల నేతలను సమన్వయ పరుస్తూ శాశ్వత శాంతికి కృషిచేస్తారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 9 యుద్ధాలను ఆపే అదృష్టం నాకు దక్కింది. ఇది పదోది. తదుపరి చర్చల కోసం శ్వేతసౌధానికి రావాలని ఔన్, నెతన్యాహూలను ఆహ్వానించా”అని ట్రంప్ ప్రకటించారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తిప్పికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఆదేశించినట్లు తెలిసింది. తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయంటూ, బీజేపీ నేతల తీరును ప్రజల్లో ఎండగట్టాలని సూచించినట్లు సమాచారం. కాగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా, పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించాలని ఆయన చెప్పారు. గురువారం సీఎం ఢిల్లీ తుగ్లక్‌రోడ్డులోని తన అధికారిక నివాసంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలు, పార్లమెంట్‌లో రాష్ట్ర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తేజస్వీ వ్యాఖ్యలపై స్పందిస్తూ గట్టిగా తిప్పికొట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. కాగా, తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రోద్బలంతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. గతంలో 'తల్లిని చంపి, బిడ్డను బతికించారు' అంటూ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలే... తాజాగా తేజస్వీ విమర్శలకు దోహదం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు, నాది హామీ..

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించాలని కోరారు. స్పీకర్ అనుమతితో బిల్లులపై మొదలైన చర్చ గురువారం అర్ధరాత్రి దాకా సుదీర్ఘంగా సాగింది. బిల్లుకు అనుకూలంగా అధికార, వ్యతిరేకంగా విపక్ష సభ్యుల వాదనలతో సభ హోరెత్తిపోయింది. బిల్లులపై ఓటింగ్‌కు శుక్రవారం సాయంత్రం నాలుగింటికి ముహూర్తం ఖరారైంది. వాటిలో రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు ఆమోదానికి మూడింట రెండొంతుల మెజారిటీ తప్పనిసరి. మోదీ సర్కారుకు అందుకు అవసరమైన సంఖ్యా బలం లేని నేపథ్యంలో బిల్లు ఎలా గట్టెక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. దాంతో ఓటింగ్‌పై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పార్లమెంటు మూడు రోజుల ప్రత్యేక సమావేశాల్లో భాగంగా గురువారం ఉదయం లోక్‌సభ సమావేశం మొదలవగానే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును విపక్షాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించడంతో దానిపై 40 నిమిషాల పాటు తీవ్ర చర్చ జరిగింది. చివరికి డివిజన్ ఓటింగ్ అనంతరం సవరణ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లును మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. కేంద్రపాలిత ప్రాంతాల చట్ట (సవరణ) బిల్లును హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు. తర్వాత చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గొగొయ్ మోదీ సర్కారు తీరుపై నిప్పులు చెరిగారు. మహిళా రిజర్వేషన్ల సాకుతో లోక్‌సభ స్థానాలను అడ్డదిడ్డంగా పెంచుకుని రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ అసలు లక్ష్యమంటూ మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ల నిమిత్తం పార్లమెంటు గతంలోనే చట్టం చేశాక మళ్లీ దానికి మార్పులను ప్రతిపాదించడం వెనక మతలబు ఏమిటని కాంగ్రెస్ సభ్యుడు కె.సి.వేణుగోపాల్ కేంద్రాన్ని నిలదీశారు. రాజ్యాంగ సవరణ బిల్లును ఇతర బిల్లులతో కలిపి చర్చకు చేపట్టరాదంటూ అభ్యంతరం వెలిబుచ్చగా దాన్ని అమిత్ షా తోసిపుచ్చారు. ఒకే అంశానికి సంబంధించిన పక్షంలో వాటిని ఉమ్మడిగా చర్చకు చేపట్టిన ఉదంతాలు గతంలో ఉన్నాయని స్పీకర్ బిర్లా స్పష్టం చేశారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు రూపంలో దేశ ప్రజాస్వామ్యంపై మోదీ సర్కారు బాహాటంగా దాడికి దిగిందని కాంగ్రెస్ సభ్యురాలు ప్రియాంకా గాంధీ వద్రా దుయ్యబట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందితే దేశంలో ప్రజాస్వామ్యమే పూర్తిగా అంతమైపోతుందని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ స్థానాలను పెంచకుండా ప్రస్తుత 543 సీట్లకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయడంలో కేంద్రానికి ఇబ్బందేమిటని ఆమె నిలదీశారు. సవరణ బిల్లు, డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని వేణుగోపాల్ ఆరోపించారు. వాటి విషయంలో ఇంత హడావుడి ఎందుకని సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లకు తమ పార్టీ మద్దతిస్తుందని స్పష్టం చేస్తూనే, జనగణన జరుగుతుండగానే ఈ హడావుడి కసరత్తు ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. బిల్లు ఉద్దేశాలను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షిప్తంగా ప్రసంగించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి కూడా మహిళా రిజర్వేషన్లను అమలు చేయకపోతే వారికి తీరని నష్టం జరుగుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయమూ జరగబోదని స్పష్టం చేశారు. “బిల్లును వ్యతిరేకించే పార్టీలు పూడ్చుకోలేని విధంగా నష్టపోవడం ఖాయం. అది మాకే లబ్ధి చేకూరుస్తుంది” అని అన్నారు.



## జనగణన మొదటి దశ తణుకులో ప్రారంభం

### ప్రారంభించిన తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 16:** జన గణన -2027 లో భాగంగా మొదటి దశ కింద గురువారం నుంచి ఇళ్ల లెక్కింపు వాటిలో వసతుల గణన ప్రారంభమైంది. ఈ మేరకు గురువారం స్థానిక కూటమి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ విధానంలో చేపట్టిన స్వీయ గణనకు సదుపాయం ప్రభుత్వం కల్పించిందని చెప్పార. ఈనెల 30 వరకు 15 రోజులు పాటు స్వీయ గణనకు అవకాశం ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు సిబ్బంది వచ్చిన సమయంలో ప్రజల వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామకుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు పూర్తి మద్దతు: ఆరిమిల్లి కృష్ణ తులసి



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 16:** తణుకు పట్టణంలోని ఇరగవరం కాలనీ పరిధిలో మహిళలు స్థాపించిన స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పేపర్ ప్లేట్ తయారీ యంత్రం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఆరిమిల్లి కృష్ణ తులసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడం ద్వారా కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. మహిళా సాధికారత అంటే కేవలం ఉపాధి మాత్రమే కాకుండా, ఆత్మవిశ్వాసం, నిర్ణయాధికారం, సమాన అవకాశాలు పొందడం కూడా ముఖ్యమని ఆమె వివరించారు.పేద మరియు మధ్యతరగతి మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయం అని, ఇలాంటి చిన్న పరిశ్రమలు మహిళలకు స్థిరమైన ఆదాయం అందించడంతో పాటు మరెంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో ముందుకు వచ్చి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తమరాపు సత్యనారాయణ, తమరాపు రమణమ్మ, బట్టవెల్లి లక్ష్మి, పశ్చిమగోదావరి జిల్లా డీవీఎంసీ సభ్యురాలు వి. ఆశాజ్యోతి, అలాగే నిర్వాహకులు వి. దేవి, ఈశ్వరి, లక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల కమిటీ కో కన్వీనర్ గా కంచం నరేంద్ర ప్రసాద్ ఎంపిక



**ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 16:-**మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న కంచం నరేంద్ర ప్రసాద్,రాష్ట్ర ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల కో కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కంచం నరేంద్ర ప్రసాద్ గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఏపీ ఆరోగ్య శాఖలో ప్రాతిపదికన పని చేస్తున్న స్టాఫ్ నర్సులు,ల్యాబ్ టెక్ని షియన్లు, ఫార్మసిస్టు,రేడియోగ్రాఫర్లు, డయాలాసిస్,ఈ ఎం టి టెక్నిషియన్లు,పారామెడికల్ ఉద్యోగులు వంటి వైద్యశాఖ ఉద్యోగ సంఘాల ఐక్య వేదికగా, రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడెందుకు బుధవారం విజయవాడలో సమావేశం నిర్వహించి,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర వైద్యశాఖ ఉద్యోగ సంఘాల ఐక్య వేదికగా,రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కో కన్వీనర్ గా కంచం నరేంద్ర ప్రసాద్,జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా కోటేశ్వర రావు, కన్వీనర్ గా అజయ్ కుమార్,కో కన్వీనర్ గా కంచం నరేంద్ర ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు.ఈ సందర్భంగా కంచం నరేంద్ర ప్రసాద్ మాటాడుతూ..... నాపై నమ్మకంతో ఇచ్చిన కో కన్వీనర్ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం కృషి చేస్తానన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పారామెడికల్ నర్సింగ్ ఉద్యోగుల సమస్యల పట్ల స్పందిస్తామని, నర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న విధి నిర్వహణ, సెలవుల సమస్యలపై సానుకూల పరిస్థితులు తీసుకురావటానికి, అహర్నిశలు ప్రయత్నం చేస్తామని నరేంద్ర ప్రసాద్ తెలిపారు.గతంలో కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉంటూ,ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారన్నారు.తన నియామకానికి సహకరించిన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు,కన్వీనర్ అజయ్ కుమార్ కు,ఎస్సీ ఎస్టీ మహిళా ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షురాలు సౌమ్యకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధికి 'రాజకీయ' శిక్షనా?

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అనేది ఒక సహజ ప్రక్రియ. అయితే 2026 తర్వాత జరగబోయే పునర్విభజన ఇప్పుడు దేశవ్యాప్తంగా ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పెను ఆందోళనకు దారితీస్తోంది. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా అట్టడుగున పడిపోయే ప్రమాదం ఉంది. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రాంతాలకు ఇది ఒక రకమైన 'రాజకీయ శిక్ష'గా మారబోతోందా? అన్నది ఇప్పుడు రాజకీయ నిర్ణయాధికారంలో ప్రాధాన్యత తగ్గించడం ఫెడరల్ స్ఫూర్తికే విరుద్ధం.

- రాజ్యాంగం ప్రకారం అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యత ఉండాలి. కానీ డీలిమిటేషన్ వల్ల పార్లమెంట్‌లో హిందీ మాట్లాడే రాష్ట్రాల ఆధిపత్యం పెరిగితే దక్షిణాది రాష్ట్రాల భాషా, సంస్కృతి మరియు స్థానిక అవసరాలకు గుర్తింపు తగ్గే ప్రమాదం వుంది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం.ఒకే దేశం,ఒకే మార్కెట్ అని చెబుతున్నప్పుడు.. అభివృద్ధి చెందిన రాష్ట్రాల కారణం ?1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ ఇందిరా గాంధీ ప్రభుత్వం 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉన్న సీట్లను 2001 వరకు స్తంభింపజేసింది. కుటుంబ నియంత్రణ పాటిస్తున్న రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోకూడదనేది దీని ప్రధాన ఉద్దేశం.అలాగే
- 2002 లో 84వ సవరణ ద్వారా అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ఈ గడువును మరో 25 ఏళ్లు అంటే 2026 వరకు పొడిగించింది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల ఒత్తిడి మేరకు కేంద్ర

మిలియన్ డాలర్ల ప్రశ్నగా వుంది.

జనాభా నియంత్రణ ఒక చారిత్రక తప్పిదంగా మారనుంది.?1970వ దశకంలో కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన జనాభా నియంత్రణ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు అత్యంత సమర్థవంతంగా అమలు చేశాయి. అక్షరాస్యత, ఆరోగ్యం, సామాజిక స్పృహ పెరగడం వల్ల ఈ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గింది. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాలు ఈ విషయంలో వెనుకబడిపోయాయి. ఇప్పుడు కేవలం జనాభాను ప్రామాణికంగా తీసుకుని సీట్లు కేటాయిస్తే జనాభాను పెంచిన రాష్ట్రాలకు 'బహుమతి', నియంత్రించిన రాష్ట్రాలకు 'కోత' విధించినట్లవుతుంది.?తాజా అంచనాల ప్రకారం లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుండి 850 కి పెరిగే అవకాశం వుంది. ఈ మార్పు జరిగితే రాష్ట్రాల వారీగా సీట్ల గణాంకాలు ఇలా ఉండవచ్చు.

రాష్ట్రం ప్రస్తుత సీట్లు అంచనా వేయబడిన సీట్లు వ్యత్యాసం ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం వున్న లోక్ సభ సీట్లు 80 కాగా ఇప్పుడు 78 శాతం పెరుగుదలతో 143 కు పెరిగే అవకాశం వుంది. బీహార్ ప్రస్తుతం 40 కాగా 97 శాతంతో 79 కు పెరగనున్నాయి.ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ప్రస్తుతం 42 కాగా కేవలం 28 శాతం పెరుగుదలతో 54 సీట్లు కానున్నాయి.తమిళనాడు ప్రస్తుతం 39 కాగా కేవలం 25 శాతంతో 49 కానున్నాయి. కేరళ ప్రస్తుతం 20 కాగా కేవలం 20 శాతం పెరుగుదలతో 24 కానున్నాయి. ఈ అంచనాలు గమనిస్తే ఉత్తరాది రాష్ట్రాల రాజకీయ ప్రాబల్యం అపరిమితంగా పెరుగుతుం ది.దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలహీనపడుతుందనేది స్పష్టమవుతోంది.?దక్షిణాది రాష్ట్రాలు దేశ జనాభాలో కేవలం 18% ఉన్నప్పటికీ దేశ జిడిపికి 35% పైగా సహకరిస్తున్నాయి. కేంద్రానికి వచ్చే పన్నుల ఆదాయంలో సింహభాగం ఇక్కడి నుండే వెళ్తోంది. ఉదాహరణకు దక్షిణాది రాష్ట్రాలు చెల్లించే ప్రతి 1 రూపాయి పన్నుకు తిరిగి పొందుతున్నది కేవలం 25 నుండి 50 పైసలు మాత్రమే. అదే ఉత్తరాది రాష్ట్రాలు 1 రూపాయి చెల్లిస్తే 2 నుండి 3 రూపాయల వరకు తిరిగి పొందుతున్నాయి. ఆర్థికంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న రాష్ట్రాలకు



ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత కేంద్రానిదే.

- ఈ సంక్షోభం నివారించడానికి జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచే ప్రక్రియను మరికొన్నాళ్లు వాయిదా వేయాలి.
- కేవలం జనాభాను మాత్రమే కాకుండా, అక్షరాస్యత, జిడిపి సహకారం, జనాభా నియంత్రణలో సాధించిన ప్రగతిని పరిగణనలోకి తీసుకుని సీట్లను కేటాయించాలి.అభివృద్ధి చెందిన రాష్ట్రాలను తక్కువ చేయడం అంటే దేశ ప్రగతిని అడ్డుకోవడమే. రాజకీయ ప్రయోజనాల కోసం దేశ సమగ్రతను, ఫెడరల్ వ్యవస్థను ఫణంగా పెట్టకూడదు. ఈ విషయంలో దక్షిణాది రాజకీయ పార్టీలు ముఖ్యంగా ఎన్డీఏలో భాగస్వాములుగా వున్న టీడీపీ, జనసేన లాంటి పార్టీలు తమ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్ర భవిష్యత్తు కోసం గళం విప్పాలి. లేనిపక్షంలో రాబోయే తరాలు రాజకీయ బానిసత్వంలో మగ్గిపోయే ప్రమాదం వుంది.
- భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పది ఏళ్లకోసారి నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. కానీ ఇది నిరంతరం వాయిదా పడుతూ వస్తోంది. అందుకు

ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన కాకుండా అన్ని రాష్ట్రాల్లోనూ లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే ఏపీలో ప్రస్తుతం 25 సీట్లు వున్నాయి. 50 శాతం పెరిగితే 37 లేదా 38 అవుతాయి.తెలంగాణాలో 17 నుంచి 25,26 కు పెరగవచ్చు.కేరళలో ప్రస్తుతం 20 సీట్లు ఉన్నాయి.అవి 30 అవుతాయి.?తమిళనాడు ప్రస్తుతం 39 సీట్లు ఉండగా అవి 58 లేదా 59కి పెరగొచ్చు.

- ఉత్తర ప్రదేశ్ ప్రస్తుతం 80 ఉండగా అవి 120కి పెరిగే అవకాశం ఉంది.
- గతంలో మాదిరిగా జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు పెంచితే ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు భారీగా పెరిగి దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు సంఖ్య తగ్గి దక్షణాది రాష్ట్రాలు ప్రాధాన్యత పూర్తిగా తగ్గుతుందనేది కాదనలేని వాస్తవం. దీనిని అధిగమించడానికి, అన్ని రాష్ట్రాల్లోనూ సమాన నిష్పత్తిలో (ప్రోరేటా ఆధారంగా) సీట్లు పెంచడం ద్వారా పార్లమెంటులో రాష్ట్రాల ప్రస్తుత బలాన్ని అలాగే ఉంచవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి.
- లోక్‌సభ మొత్తం సీట్లు ప్రస్తుతం ఉన్న 543 నుండి 850కి పెరిగే అవకాశం వుంది.
- ఈ పునర్విభజన పూర్తయిన వెంటనే చట్టసభల్లో 33 శాతం మహిళా కోటా అమలులోకి వస్తుంది. అంటే 850 సీట్లలో సుమారు 280 కంటే ఎక్కువ సీట్లు మహిళలకు కేటాయించబడతాయి.
- దీని కోసం రాజ్యాంగ సవరణ బిల్లు 131వ సవరణ మరియు డీలిమిటేషన్ బిల్లు 2026పై పార్లమెంటులో చర్చలు జరుగుతున్నాయి.? మొత్తానికి కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా ప్రస్తుత సీట్ల నిష్పత్తిని కాపాడుతూనే సంఖ్యను పెంచడం ద్వారా ఫెడరల్ స్ఫూర్తికి భంగం వాటిల్లకుండా వుంటుంది.దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది.

కోనాల భీమారావు
ఫ్రీలాన్స్ జర్నలిస్టు
మొబైల్ :9705557367




## 104 వైద్య సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పోడూరు వజ్ర భారతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 17. పెనుమదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 104 వైద్య సిబ్బంది ప్రతీ నెల నిర్ణీత తేదీలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ ప్రత్యేక అధికారిగా అదనపు విధులు నిర్వర్తిస్తున్న పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామ పంచాయతీ వద్ద గురువారం జరిగిన 104 మెడికల్ క్యాంపును అయన పరిశీలించారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. జల వనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు నియోజకవర్గం ప్రజలకు అవసరం అయినపుడు అత్యవసర వైద్య సేవలు అందేలా చూస్తున్నారన్నారు. నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు మాట్లాడుతూ అనారోగ్యానికి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధులు మంత్రి నిమ్మల రామానాయుడు మంజూరు చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ పార్టీ సెక్రటరీ దిద్దే హరికృష్ణ మరియు పంచాయతీ కార్యదర్శి సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు.

104 వైద్య సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకోవాలి. పోడూరు వజ్ర భారతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 17. పెనుమదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 104 వైద్య సిబ్బంది ప్రతీ నెల నిర్ణీత తేదీలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ ప్రత్యేక అధికారిగా అదనపు విధులు నిర్వర్తిస్తున్న పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామ పంచాయతీ వద్ద గురువారం జరిగిన 104 మెడికల్ క్యాంపును అయన పరిశీలించారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. జల వనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు నియోజకవర్గం ప్రజలకు అవసరం అయినపుడు అత్యవసర వైద్య సేవలు అందేలా చూస్తున్నారన్నారు. నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు మాట్లాడుతూ అనారోగ్యానికి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధులు మంత్రి నిమ్మల రామానాయుడు మంజూరు చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ పార్టీ సెక్రటరీ దిద్దే హరికృష్ణ మరియు పంచాయతీ కార్యదర్శి సుధారాణి సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకమునకు రూ.1, 01,116 /- విరాళం



**అన్నవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :-16 :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు వెంకటరమణ శేష గోవింద్ శ్రీమతి చూడామణి దంపతుల పేరు మీద రూ. 1,01,116 /-లు విరాళమును దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎస్ సూర్య చక్రధరరావు చేతులకు అందజేశారు ప్రతి సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో సెప్టెంబర్ 1వ తేదీన శ్రీ స్వామివారి భక్తులకు అన్నదానం జరిపించవలసినదిగా కోరారు ఈ సందర్భంగా దాతను ఈవో సూర్య చక్రధరరావు అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ దామెర కృష్ణ రావు పాల్గొన్నారు

## చిల్లంగిలో గుబ్బాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ముద్రగడ గిరిబాబు

**కిర్లంపూడి,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఏప్రిల్, 16:-** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో గుబ్బాలమ్మ అమ్మవారి జాతర వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో జాతర విశేషాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.






## తుని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం

**కోటనందూరు,ఏప్రిల్ 16, వజ్రభారతి:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో తుని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు కళ్ళు చెదిరే విజయంతో రికార్డు సృష్టించారు. కాకినాడ జిల్లాలోనే ప్రభుత్వ విద్యా సంస్థల సత్తాను చాటుతూ, ఈ ఏడాది పరీక్షల్లో పతకాల పంట పండించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి మొత్తం 618 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 450 మంది అద్భుతమైన ఉత్తీర్ణత సాధించి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు. కేవలం పాస్ అవ్వడమే కాకుండా, విద్యా నాణ్యతలోనూ రాజీ పడకుండా సుమారు 150 మందికి పైగా విద్యార్థినులు 90 నుండి 95 శాతం పైగా మార్కులను కైవసం చేసుకోవడం విశేషం.ఈ అసాధారణ విజయ ప్రస్థానాన్ని చూసి కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దంతులూరి బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే విద్యార్థినులకు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఫలితాలు సాధించగలరని ఈ విజయం నిరూపించిందని ఆయన కొనియాడారు. విద్యార్థినుల కష్టానికి, అధ్యాపకుల అంకితభావానికి దక్కిన ఫలితం ఇదని పేర్కొంటూ, రేపటి తరం విజేతలుగా ఎదిగిన ఈ విద్యార్థులను ఆయన సాదరంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి విద్యార్థినుల ప్రతిభను మెచ్చుకుంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ అద్భుత ఫలితాలతో తుని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరోసారి జిల్లాలోనే అత్యుత్తమ విద్యా కేంద్రంగా తన ప్రాధాన్యతను చాటుకుంది.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 21 రోజులకు రూ.1.2 కోట్లు



**అన్నవరం వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :- 16 :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను గురువారం నిర్వహించారు.గడచిన 21 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ. 1,02,43,731,00 /-( ఒక కోటి రెండు లక్షల నలభై మూడువేల ఏడు వందల ముప్పై ఒక రూపాయి లు ) రాగా బంగారం 26 గ్రాములు,వెండి 280 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ యుయస్ఏ 02 డాలర్లు తో పాటు మరికొంత విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. సూర్యచక్రధరరావు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు,అర్చకులు,నాయీ బ్రాహ్మణులు,స్వచ్ఛంద సేవా సంస్ద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో వివేక జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**కోటనందూరు, ఏప్రియల్ 16, వజ్రభారతి:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో తుని వివేక జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో తుని పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచామని కళాశాల యాజమాన్యం ప్రకటించింది. వరుసగా 5 సంవత్సరాల పాటు ప్రథమ స్థానంలో నిలవడం విశేషమని, విద్యా సంస్థలలో గర్వకారణమని విద్యా సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎన్. సాయికృష్ణ 470 మార్కులకు గాను 465 మార్కులు, బైపీసీ విభాగంలో పి శివకృష్ణ 455 మార్కులకు గాను 448 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్. హారిక 1000 మార్కులకు గాను 988 మార్కులు, బైపీసీ విభాగంలో పి స్వర్ణ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించి పట్టణంలో అగ్రస్థానంలో నిలిచారని వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ గరగా కృష్ణ, విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గరగా మధిలి మాట్లాడుతూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులను విశేషంగా అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ పి సూరిబాబు, ఎన్.వి.ఎ. నాయుడు, గోవిందరాజులు, వరప్రసాద్, వీర భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించారు.



## వెల్దుర్తి విధి విక్రయ వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలి: ఏఐటీయూసీ



**వెల్దుర్తి ఏప్రిల్ 16 (వజ్రభారతి ):** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఎంపిడిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐటియుసి అనుబంధ సంఘం చిన్న వ్యాపారస్తులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈరోజు పాత బస్టాండ్ సర్కిల్ నుండి వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా బయలుదేరి గ్రామపంచాయతీ కార్యదర్శి గారికి మరియు వెల్దుర్తి ఎం పి డి ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ మండల కార్యదర్శి టీ కృష్ణ ఏఐటియుసి మండల కార్యదర్శి మాధవస్వామి మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణ నందు సుమారు 600 కుటుంబాలు వీధి వీధి తిరిగి వ్యాపారాలు చేస్తూ జీవనోపాధి చేస్తున్నాయి. ప్రస్తుతం నిత్యవసర ధరలు పెరగడం వ్యాపారాలు అంతం త మాత్రమే ఉన్నాయి పన్ను కట్టలేని పరిస్థితి ఏర్పడింది ఉన్నతాధికారులు మా పరిస్థితిని తెలుసుకొని చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలని అదేవిధంగా కొత్తగా టెండర్లు పాడినవారు వ్యాపారస్తులు తో ప్రభుత్వం నిర్ణయించిన సుంకం మాత్రమే వసూలు చేయాలి. విధి విక్రయసంఘం మండల ప్రధాన కార్యదర్శి కే అనిల్ కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణంలో పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ వీధి వీధి తిరుగుతూ పూలు పండ్లు కూరగాయలు వివిధ వ్యాపారాలు చేస్తూ వెల్దుర్తి లో చాలామంది జీవనం సాగిస్తున్నారు ఆదివారం సంత మార్కెట్లో తాగునీరు వీధిలైట్లు చిన్నపాటి వర్షం వస్తే ఇబ్బందులు ఉన్నాయి కాబట్టి వ్యాపరుస్తులకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల నాయకులు వెంకటేశ్వర్లు చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు బషీర్ భాష, సుధాకర్,వెంకటేష్, రమణమ్మ,కృష్ణవేణమ్మ మొదలగు చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.




## నీరు లేక గొంతు ఎండిపోతుంది అంటూ జల్దం గిరిజన గ్రామస్తులు



**రౌతులపూడి వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :- 16** రౌతులపూడి మండలం జల్దం గిరిజనులు వేసవికాలం లో నీరు లేక గొంతు ఎండిపోతుందంటూ జల్దం గ్రామస్తుడు జగ్గారావు ఆవేదన జగ్గారావు మాట్లాడుతూ గ్రామస్తులు ఖాళీ బిందెలతో నిరసన పంచాయతీ సెక్రెటరీ ఎన్నిసార్లు. మొరపెట్టుకున్న ఫలితం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బోరు ఉన్నప్పటికీ ఎర్రటి నీరు ఇసుక రావడంతో తాగడానికి పనిచేయకపోవడంతో గ్రామపంచాయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మేము కాలయాపన చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే తక్షణమే ఉన్నత అధికారుల స్పందించి గిరిజన ప్రజలకు తాగునీరు అందించాలని జగ్గారావు తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఏసీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

### ఆడిట్ అంశాలపై సమగ్రంగా చర్చించిన కమిటీ



**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 16:** అమరావతి వెలగపూడి అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం జరిగిన పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. పీఏసీ కమిటీ సభ్యుడి హోదాలో పాల్గొన్న ఈ సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాలు శాఖకు సంబంధించిన ఆడిట్ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా టెండర్ డిస్కౌంట్ మాఫీ కారణంగా జరిగిన అదనపు ఖర్చులు, రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను అధికారులు సమర్పించిన నివేదికల ఆధారంగా కమిటీ పరిశీలించినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాధనం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరాలను రాధాకృష్ణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జగన్‌ను మించిన మహిళా పక్షపాతి ఎవరుంటారు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుంది..**

**గురజాడ, కందుకూరి ఆలోచనలకు నిజమైన వారసుడు జగన్..**

**ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కు వైఎస్సార్ సిపి సంపూర్ణ మద్దత్తు..**

**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,16:-** చట్టసభల్లో మహిళకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన చట్టాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తుందన్నారు ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు పై కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడం అభినందనీయమన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 50 శాతం మహిళా రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు మహిళా రిజర్వేషన్ ను అమలు చేసి కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి గొప్ప సంఘ సంస్కర్తల నిజమైన వారసుడిగా జగన్ సార్ధకతను సముపార్జించుకున్నారని నాగమణి పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పరిపాలనలో మహిళా



సాధికారత సాధించే దిశగా చిత్తశుద్ధితో పని చేసారని గుర్తు చేసారు. రాజకీయ, విద్య, ఆర్థిక రంగాల్లో మహిళ విజయం సాధించడానికి జగన్ చేసిన ప్రయత్నం ఇప్పటి వరకు మరే నాయకుడు చేయలేదన్నారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించిన నాటి నుంచే ఆయన మహిళా స్వావలంబన పై తనకున్న ప్రణాళికలకు అమలు చేసారని అందులో భాగంగా తన క్యాబినెట్ లో ఒక ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు నలుగరు మహిళా మంత్రులకు స్థానం కల్పించారని పేర్కొన్నారు. మంత్రి పదవుల కేటాయింపుల్లో సైతం హోం శాఖ, వైద్యారోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ వంటి కీలకమైన శాఖలను మహిళలకు అప్పగించారన్నారు. ప్రభుత్వం పరిపాలనలోనూ మహిళా ప్రాధాన్యత ప్రతిబింబించేలా జగన్ హయాంలో మహిళ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి పదవిని నీలం సాహ్నికి కట్టబెట్టారని తెలిపారు. ఇలా మహిళా ప్రాధాన్యత ఉన్న ప్రతీ స్థానంలో వారికే అవకాశం కల్పించి మహిళా సాధికారతకు చిత్తశుద్ధితో బాటలు వేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు.

## నందీశ్వర స్వామికి అభిషేకం



**ఉండ్రాజవరం, వజ్ర భారతి, ఏప్రిల్ 16.:** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం గ్రామంలో శ్రీ బ్రహ్మసూత్ర ప్రతిష్ట శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం రాత్రి ప్రదోషకాలంలో త్రయోదశి సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం జరిగినది ప్రతినెల అమావాస్య ముందర వచ్చే త్రయోదశి రోజున మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం నందీశ్వరుడికి అభిషేకం మరియు పూజలు చేస్తే శని దోషాలు పోయి ఆరోగ్యం మంచిగా ఉండి మనశ్శాంతి లభిస్తుందని మానవుడికి జీవితంలో గ్రహదోషాలు ఉన్న ఈ నందీశ్వర అభిషేకంతో దోషాలు పోతాయి అని ఆలయ అర్చకులు మద్దిరాల తారక వెంకట రమణ తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆకెళ్ళ శ్రీనివాసరావు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నందీశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

## విద్యా బాల మందిర్ లో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో కందుకూరి వీరేశలింగం పంతులు నూట డబ్బై ఎనిమిదవ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం (1849–1919) ఆంధ్ర దేశంలో సంఘసంస్కరణ, తెలుగు సాహిత్యంలో నవయుగ వైతాళికుడు. రాజమండ్రిలో జన్మించిన ఆయన, స్త్రీ విద్యా, వితంతు పునర్వివాహల కోసం పోరాడి, తెలుగులో మేదటి నవల 'రాజశేఖర చరిత్ర ' రాశారు.బ్రహ్మ సమాజ భావాలతో మూఢనమ్మకాలను ,సాంఘిక దురాచారాలను తీవ్రంగా వ్యతిరేకించి, ఆంధ్రులలో పునరుజ్జీవనానికి బాటలు వేశారన్నారు .ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు,సుధాకర్,శ్యామల,క్రృష్టా అనీల విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.





## తిరుమలలో శ్రీవారి దర్శనంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు

**పోలవరం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్16:** తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న వారికి అధికారులు సంప్రదాయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వరి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని కోరుకున్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని స్వామివారిని వేడుకున్నారు.రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వంక్రీడా అభివృద్ధికి కృషి కొనసాగిస్తాం శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జగదీశ్వరి పేర్కొన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి మరింత శ్రద్ధతో సేవలు అందిస్తామని తెలిపారు.యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని అన్నారు.ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భక్తి పరవశంలో స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం ముగిసింది.

## పోలవరం నియోజకవర్గంలో భారత జనగణన--2027 కార్యక్రమం ప్రారంభం

### ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిలి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్16:** పోలవరం నియోజకవర్గంలో భారత జనగణన--2027 కార్యక్రమానికి సంబంధించిన గృహ జాబితా మరియు గృహ గణన ప్రక్రియను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఐటీడీఏ కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫోన్ ద్వారా ఆయన స్వీయ గణన రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఖచ్చితమైన మరియు నిజమైన సమాచారాన్ని అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 మే 1 నుండి 30 వరకు గృహ గణన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే 2026 ఏప్రిల్ 16 నుండి 30 వరకు పౌరులు స్వీయ గణన విధానం ద్వారా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.ప్రజలు వెబ్‌సైట్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి.అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలి గణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలి సందేహాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1855 ను సంప్రదించాలి ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ రాములు నాయక్, డిటి పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో దిండి వెంకటేశ్వర ఆధ్వర్యంలో చలివేంద్రం




**గోకవరం, వజ్రభారతి,ఏప్రిల్ 16 (చిక్కిరెడ్డి వీరబాబు ):** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో కామరాజుపేట రోడ్ లో గల వినాయకుడు గుడి వద్ద టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని చల్లా రాజ్యలక్ష్మి అన్నారు.. ఈ విషయంపై దిండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. ఈ వినాయకుడు గుడి..కామరాజుపేట సూరంపాలెం కొత్తపల్లి వెళ్లే రోడ్లకు మధ్యలో ఉంటుందని.. అటుగా వెళ్లే బాటసారులు మండు వేసవి కావడం వల్ల ఆ గుడి దగ్గరకు వచ్చి కాసేపు సేదతీరి దాహం తీర్చుకొని వెళతారని. దాహార్తుల దాహం తీర్చడానికి ఈ గుడి దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు..ఈ కార్యక్రమంలో. (42 భూత్ ఇంచార్జ్ )ముని వెంకట్రావు. దిండి సూరిబాబు. మేడిపూడి బుజ్జి.దిండి ప్రసాద్ రావు.జనసేన నాయకులు పువ్వల రాజువద్దే ఆనంద్ మెడబోయిన ఎంకన్న.దిండి బాబురావుతదితరులు పాల్గొన్నారు

# కర్నూల్ లో రాయలసీమ నీటి ప్రాజెక్టులు సమాలోచన సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ
- వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి
- వైయస్సార్సీపి తాలూకా ఐటీవింగ్ కార్యదర్శి ఎం, చంద్రశేఖర్ రెడ్డి



**తుగ్గలి ఏప్రిల్ 16 ( వజ్ర భారతి న్యూస్):** కర్నూలు లోని బిర్లా గేటు సమీపంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో రాయలసీమ నీటి ప్రాజెక్టులు – సమాలోచన సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కరువు సీమకు నిజమైన వరమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాయలసీమ రైతులకు ఈ ప్రాజెక్టు జీవనాధారంగా మారుతుందని తెలిపారు. అలాంటి కీలక సాగునీటి ప్రాజెక్టు పనులను నిలిపివేయడం ద్వారా రాయలసీమ అభివృద్ధిని అడ్డుకుంటూ, రైతుల ఆశలను భగ్నం చేసిన చర్యలతో చంద్రబాబు నాయుడు రాయలసీమకు ద్రోహిగా నిలిచారని తీవ్రంగా విమర్శించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నేనే ఆపించానని చెబుతుంటే మన ముఖ్యమంత్రి ఎందుకు సమాధానం చెప్పడం లేదన్నారు. రాయలసీమ ప్రాంతం ఎప్పటికీ కరువు బారిన పడుతూ ఉండకూడదంటే, ఇలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం అత్యవసరమని ఆమె అన్నారు. రైతులు నీటి కోసం ఆకాశాన్ని చూసే పరిస్థితి మారాలంటే ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో ముందుకు రావాలని ఆమె సూచించారు. అంతేకాకుండా, గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మధ్యలోనే ఆపివేయడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందని, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోవడం వల్ల వేలాది ఎకరాలు పాడైపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే గుండ్రేవుల ప్రాజెక్టును కూడా ప్రారంభించాలని తెలియజేశారు..ఈ సందర్భంగా వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి ఎం, శ్రీనివాస్ రెడ్డి మరియువైయస్సార్సీపి తాలూకా ఐటీవింగ్ కార్యదర్శి ఎం, చంద్రశేఖర్ రెడ్డి, విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ రైతుల సమస్యల పరిష్కారానికి అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి , పిఎసి మెంబర్ మాజీ మంత్రి వర్యులు సాకే శైలజానాథ్ , కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ గంగుల ప్రభాకర్ రెడ్డి,అనంతపురం,కర్నూలు మాజీ ఎంపీలు తలారి రంగయ్య ,బుట్టారేణుక ,ఎమ్మెల్యే లు బాలనాగిరెడ్డి , విరూపాక్షి , జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి , ఎమ్మెల్సీ మధుసూదన్ ,మాజీ ఎమ్మెల్యేలు సాయి ప్రసాద్ రెడ్డి,మణి గాంధీ,మాజీ మేయర్ బి వై రామయ్య ,మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ,శశికళ ,మాజీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ , మహిళా విభాగం అధ్యక్షులు రేణుక , గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుడి రామచంద్ర రెడ్డి, మేధావుల ఫోరం జనరల్ సెక్రెటరీ రాతనమోహన్ రెడ్డి, రాతన ఆర్ఐ హుస్సేన్,నియోజకవర్గాల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శిలు, అనుబంధ విభాగాల రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# చెరువు తండాలో సిసి రోడ్ ప్రారంభం

### వైఎస్సార్సీపీ వార్డు సభ్యుల టీడీపీలో చేరిక

### అభివృద్ధి అంటే టీడీపీనే -- ఎమ్మెల్యే ఖ.జు. శ్యాం కుమార్



తుగ్గలి ఏప్రిల్ 16 (వజ్ర భారతి న్యూస్): తుగ్గలి మండల పరిధిలో ని చెరువు తండా గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే ఖ.జు. శ్యాం కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో స్పందిస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, అభివృద్ధిని నిలిపివేసిందని మండిపడ్డారు. “అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ, ప్రజల సంక్షేమం అంటే టీడీపీనే” అని స్పష్టం చేశారు. తండా గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు అన్నీ టీడీపీ హయంలోనే వేగంగా అభివృద్ధి చెందాయని, వైఎస్సార్సీపీ పాలనలో మాత్రం గ్రామాలు వెనుకబడ్డాయని విమర్శించారు. అలాగే తండా గ్రామాలను ఇతర గ్రామాల మజరాల నుంచి బయటకు తీసి, వాటికి స్వతంత్ర గుర్తింపు ఇచ్చి, సర్పంచ్ వ్యవస్థను తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీయే అని ఘాటుగా చెప్పారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం మాజీ ఉప ముఖ్యమంత్రి కె.ఈ. కృష్ణమూర్తి దూరదృష్టి ఫలితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరువు తండా గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ వార్డు సభ్యులు జయరాముడు నాయక్, దేవమ్మ దంపతులు వైఎస్సార్సీపీ వైఫల్యాలకు విసిగి, ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ “ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీకి భారీ షాకులు తప్పవు, గ్రామ స్థాయిలో ప్రజలు టీడీపీ వైపు పెద్ద ఎత్తున మళ్లుతున్నారు” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



## రాష్ట్ర టిడిపి కార్యదర్శికి కన్నబాబుకి అభినందన వెల్లువ

### పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా కన్నబాబు

**గోకవరం, వజ్రభారతి,ఏప్రిల్ 16 (చిక్కిరెడ్డి వీరబాబు ):** ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము సొసైటీ చైర్మన్, సొసైటీ చైర్మన్ గాజంగం సత్తిబాబు, మండల పార్టీ అధ్యక్షులు పిల్లా అర్జున సారథి ,మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర. బదిరెడ్డి బాబి.దాసరి సీతారాం, మండిగ గంగాధర్ , ఉంగరాల గణేష్, మలిరెడ్డి సిరి,మండిగ బాలాజీ. సత్యం పెద్దబ్బులు, నారా ప్రసాద్, బాదంపూడి ప్రకాష్, మల్లి రెడ్డి శ్రీకృష్ణ. పైలా శ్రీనివాసరావు,సాలాపు నలమహారాజు. పోసిన ప్రసాద్. బదిరెడ్డి రవి, పోతబత్తుల శ్రీను, గెడ్డం బాబు, రాయవరపు శ్రీనివాసరావు,అల్లాడ అరుణ, మచ్చ మోహన్, పాలాటి శ్రీనివాసరావు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్త, మార్త చిట్టిబాబు,చీకట్ల రాజు మొదలగు వారు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహాయం

### రూ. 8.65 లక్షల ఎల్ ఓ సి మంజూరు



**బుట్టాయగూడెం (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్16:** బుట్టాయగూడెం మండలం నూతిరామన్నపాలెం గ్రామానికి చెందిన జరబాల సాయి రామ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదం అనంతరం తక్షణ వైద్య సహాయం అవసరమైనప్పటికీ, కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో చికిత్సను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి తమ సమస్యను వివరించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మానవత్వంతో ముందుకు వచ్చి అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపట్టారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా రూ. 8 లక్షల 65 వేల లోన్ ఆఫ్ క్రెడిట్ ( ఎల్ ఓ సి)ను మంజూరు చేయించారు. ఈ సహాయం ద్వారా సాయి రామ్‌కు అవసరమైన చికిత్స నిరాటంకంగా కొనసాగేందుకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమయంలో అండగా నిలిచి సహాయం చేసినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలను ప్రశంసిస్తున్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం







**నరసాపురం, వజ్రభారతి, ఏప్రిల్ 16:** నర్సాపురంలో మహిళా ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు భారత రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి మద్దతుగా పశ్చిమ గోదావరి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నరసాపురంలో విశేష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు దిశగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి నాయకత్వంలో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా: ముళ్ళపూడి రేణుక మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయం మహిళల రాజకీయ సాధికారతకు కొత్త దిశను నిర్దేశిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం, స్వావలంబన కోసం అనేక కీలక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని ఆమె అన్నారు. ఈ బిల్లుతో మహిళలకు రాజకీయ రంగంలో మరింత ప్రాధాన్యం లభించి, సమాన హక్కులు మరియు అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధ రాజు హాజరయ్యారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల విద్యార్థినిలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసారు.



## ఘనంగా కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు

**గోకవరం, వజ్రభారతి,ఏప్రిల్ 16:(చిక్కిరెడ్డి వీరబాబు ):** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం గ్రామం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరావు, పసల గణేష్, తాటికొండ సురేష్, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, గని రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ, సుబ్బారావు, రామసేన సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావుని పరామర్శించిన ఎంపీపీ క్రాంతి సుధాకర్



**అన్నవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే.వీరబాబు ఏప్రిల్ :-16 :** ప్రత్తిపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ క్రాంతి సుధాకర్ ఈరోజు అన్నవరం గ్రామంలో పర్యటించి ఇటీవలే గుండె శాస్త్ర చికిత్స( హార్ట్ ఆపరేషన్) చేయించుకుని కోలుకుంటున్న వైసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావుని వారి నివాసంలో క్రాంతి సుధాకర్ పరామర్శించారు అప్పారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా అప్పారావుకి మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంపీపీ ధైర్యం చెప్పారు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ అడపా సోమేష్ కత్తిపూడి ఎంపీటీసీలు చల్లా సత్య వర ప్రసాద్ సప్ప రాంబాబు తాటిపాక కృష్ణ తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు

## జిన్నారం పోచమ్మ తల్లి ఆలయనిర్మాణానికి పూర్తి సహకారం అందజేస్తా

### పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్16 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** జిన్నారం మున్సిపల్ కేంద్ర పోచమ్మ తల్లి ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువకులు పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్లి జిన్నారం గ్రామ కేంద్రంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఆలయ నిర్మాణాలకు ఎల్లప్పుడూ ముందుంటానని తల్లి దీవెనల తో ప్రజలంతా సుఖశాంతులతో చల్లగా ఉండాలని అతి త్వరలో నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయాలని మీకు ఎటువంటి సహకారం కావాలన్నా వెంటనే నాకు తెలపాలని ఆయన తెలియజేశారు, ఆలయ కమిటీ గ్రామ పెద్దలు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేశం గౌడ్,భోజిరెడ్డి,మాజీ ఎంపిటిసి అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ మంద రమేష్ ఏర్పుల లింగం శ్రీధర్ గౌడ్ తోట నర్సింగరావు బ్రహ్మేం దర్ గౌడ్ అశోక్ ఏర్పుల భాస్కర్ ఏర్పుల శేఖర్ కుమార్ ఎల్లయ్య దుర్గేష్ శేఖర్ మోహన్ వెంకటేష్ వినేష్ భూములు వీరేష్ నర్సింలు నిఖిల్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.



# చెరువు తండాలో సిసి రోడ్ ప్రారంభం

### వైఎస్సార్సీపీ వార్డు సభ్యుల టీడీపీలో చేరిక...అభివృద్ధి అంటే టీడీపీనే -- ఎమ్మెల్యే కె.ఈ. శ్యాం కుమార్



**తుగ్గలి ఏప్రిల్ 16 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలో ని చెరువు తండా గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ,శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో స్పందిస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, అభివృద్ధిని నిలిపివేసిందని మండిపడ్డారు. "అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ, ప్రజల సంక్షేమం అంటే టీడీపీనే" అని స్పష్టం చేశారు. తండా గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు అన్నీ టీడీపీ హయంలోనే వేగంగా అభివృద్ధి చెందాయని, వైఎస్సార్సీపీ పాలనలో మాత్రం గ్రామాలు వెనుకబడ్డాయని విమర్శించారు. అలాగే తండా గ్రామాలను ఇతర గ్రామాల మజరాల నుంచి బయటకు తీసి, వాటికి స్వతంత్ర గుర్తింపు ఇచ్చి, సర్పంచ్ వ్యవస్థను తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీయే అని ఘాటుగా చెప్పారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం మాజీ ఉప ముఖ్యమంత్రి కె.ఈ. కృష్ణమూర్తి దూరదృష్టి ఫలితమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరువు తండా గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ వార్డు సభ్యులు జయరాముడు నాయక్, దేవమ్మ దంపతులు వైఎస్సార్సీపీ వైఫల్యాలకు విసిగి, ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ "ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీకి భారీ షాకులు తప్పవు, గ్రామ స్థాయిలో ప్రజలు టీడీపీ వైపు పెద్ద ఎత్తున మళ్లుతున్నారు" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మహిళలకు పెద్దపీట

### ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

అమరావతి:మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మరోసారి స్పష్టం చేశారు. జగన్ పాలనలో మహిళలకు 'గోల్డెన్ పిరియడ్' అనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. 'జగన్ పాలనలో మహిళల భద్రత కోసం దిశ చట్టం, యాప్, ప్రత్యేక పోలీస్ స్టేషన్లు తీసుకువచ్చారు. ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యం. అమ్మ ఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉదాహరణలు. స్థానిక సంస్థల్లో 50? కంటే ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. మహిళా బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలు అభ్యంతరకరం. కూటమి పాలనే మహిళలకు డార్క్ పిరియడ్. సాక్షాత్తు ఎంపీగా ఉన్న శబరినే సీఎంవో అధికారి అవమాస్తే సీఎం చంద్రబాబు ఖండించలేదు. మహిళలపై అవమానకర వ్యాఖ్యల చేసిన చరిత్ర టీడీపీదే. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చంద్రబాబును మహిళా ఎంపీ శబరి నిలదీయాలి. సోషల్ మీడియాలో మహిళలను అవమానిస్తున్నది టీడీపీనే. మహిళల గౌరవం గురించి మాట్లాడే ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీ జాబ్ మేళా

### 1315 మందికి పైగా ఉద్యోగావకాశాలు -- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిలి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భారీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 16కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని, సుమారు 1315 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బీటెక్, ఐటీఐ, ఫార్మసీ తదితర అర్హతలు కలిగిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ మేళాకు అర్హులని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో రావాలని సూచించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వందల మందికి అన్నదానం



**శంఖవరం, వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఏప్రిల్ :-16 :** శంఖవరం మండలం మండపం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తి, గౌరవ భావాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సవ వాతావరణాన్ని తలపించింది. ఉదయం కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నాయకులు, గ్రామ పెద్దలు ఆయన ఆశయాలపై ప్రసంగించారు. సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ గారు చేసిన కృషి చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన సమానత్వ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలకు, పాదచారులకు, సమీప ప్రాంతాల నుండి వచ్చిన వారికి విశాలంగా అన్నదానం చేశారు. వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. కార్యక్రమ నిర్వహణలో యువత సేవా భావంతో ముందుకు రావడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ నావూరి వీరభద్రరావు, ముఖే వీరబాబు, పులుగు వ్యాపారియ దాసరి నూకరాజు, ఎమ్మిలి పెద్దాపురం కొండ్రు చిన్నిబాబు, పులుగు శ్రీను, ఎమ్మిలి సూరిబాబు, పసుపులేటి కుసలరాజు తదితరులు ముఖ్యంగా పాల్గొన్నారు. వీరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో కృషి చేశారు. అలాగే అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విశేషంగా మద్దతు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. చివరిగా, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ మహా అన్నదాన కార్యక్రమం గ్రామంలో సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.



# నర్సాపూర్ మండల సమైక్య ఆధ్వర్యంలో ఏకరూప దుస్తుల తయారీకి శిక్షణ శిబిరం

**మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తుల తయారీతో ఉపాధి లభిస్తుంది**

**డిపిఎం యాదయ్య... ఏపిఎం సంగమేశ్వర్**

నర్సాపూర్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్16 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్): మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా పరిధిలోని నర్సాపూర్,కౌడిపల్లి చిలిపిచేడు,శివంపేట మండలాలకు సంబంధించిన టైలర్స్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ కొరకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీపీసీ (ఆర్గనైజేషన్ ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్) ద్వారా టైలర్ కు శిక్షణ ఇప్పించడం జరిగింది ఈ శిక్షణలో కొలతలు తీసుకునే విధానము స్టిచ్చింగ్ చేసే విధానము కాజా బటన్ నిర్వహణ మరి కుట్టు మిషన్ రిపేర్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది 60 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగింది ట్రైనర్ జ్యోతి భార్గవి ల ద్వారా నిర్వహించడం జరిగింది,ఈ శిక్షణ కార్యక్రమంలో డి పి ఎం యాదయ్య మాట్లాడుతూ విద్యార్థుల యూనిఫాం స్టిచ్చింగ్ వలన సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు ఉపాధి లభిస్తుందని ఈ శిక్షలు ఎంతో ఉపయోగపడుతుందని ముందు ముందు అంగన్వాడి విద్యార్థులు గవర్నమెంట్ ఆసుపత్రిలకు సంబంధించిన డ్రెస్సులు స్టిచ్చింగ్ చేయవలసి ఉంటుందని తెలుపడం జరిగింది, ఏపిఎం సంగమేశ్వర్ సార్ మాట్లాడుతూ ట్రైనింగ్ వల్ల నైపుణ్యత పెరుగుతుందని ఆర్థికంగా ఎదుగుదల జరుగుతుందని వివరించడం జరిగింది శిక్షణ పొందిన వారందరికీ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డీపీఎం భీమయ్య సీసీలు రవీందర్ నాగరాజు నర్సింలు పాల్గొనడం జరిగింది.

# అనాథలైన చిన్నారులకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అండ

**మృతుడు దుర్గేష్ కుటుంబానికి పరామర్శ ఆడబిడ్డల పేరిట రూ.50 వేల డిపాజిట్**



**గుమ్మడిదల మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 16 రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** ఇంటి పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అండగా నిలిచారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని చాకలి దుర్గేష్ అకాల మరణంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి గురువారం మృతుడి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దుర్గేష్ కుమార్తెలైన ప్రవళిక, లిఖితల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి పేరిట ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున పోస్టాఫీసులో డిపాజిట్ చేయిస్తానని ప్రకటించారు. అదనంగా తక్షణ అవసరాల కోసం నగదు సాయం అందజేసి, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం సిజిఆర్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్,నాయకులు వెంకట్రాం రెడ్డి,రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు, పాల్గొన్నారు.

# కాలనీలోని సమస్యలపై ఆరా తీస్తున్న చైర్మన్ కుమార్ గౌడ్

**12వ వార్డులో సమస్యలపై చైర్మన్ కుమార్ గౌడ్ ప్రజలతో ముచ్చటిస్తూ సమస్యలను తెలుసుకున్న చైర్మన్**

**గుమ్మడిదల మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 16 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శనివారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో తాగునీటి సరఫరా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల పరిస్థితిపై గ్రామ నాయకులతో కలిసి ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న చైర్మన్, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలతో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభ్యర్థనలను వినిపించుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, నాయకులు ఆకుల సత్యనారాయణ, వెంకట్రాం రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు ఘన వీడ్కోలు

**శిక్షణ పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదా పొందిన ఏ.ఎన్.ఓ. అజయ్ కుమార్ కు సత్కారం**

**సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 16 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు గురువారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో,గీతంతో పాటు, దేశానికి వారు అందించిన ఆదర్శప్రాయమైన సేవ, అంకితభావం,క్రమశిక్షణలను ఈసందర్భంగాగుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పట్టభద్రులవుతున్న క్యాడెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్.సీ.సీ. శిక్షణ యొక్క నిజమైన విలువ కేవలం 'సి' సర్టిఫికేట్ సంపాదించడం వరకే పరిమితం కాదని చెప్పారు. 'ఇది మీకు స్థైర్యం,క్రమశిక్షణ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ గుణాలే దేశానికి అర్థవంతంగా సేవ చేసేందుకు మీకు మార్గదర్శకంగా ఉంటాయిఅనిఅన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ గౌరవ అతిథులుగా హాజరై, పట్టభద్రులవుతున్న క్యాడెట్ల అంకితభావాన్ని వారి సేవను



ప్రశంసించారు. ఈసందర్భంగా అసోసియేట్ ఎన్.సీ.సీ. ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ తన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి, లాంఛనంగా ఆ హోదాను స్వీకరించినందుకు అతిథులు ఆయనను అభినందించిసత్కరించారు. ఈ కార్యక్రమంలో, పట్టభద్రులవుతున్న క్యాడెట్లు తమ ఎన్.సీ.సీ.ప్రస్థానం ఎంత గొప్పదో పంచుకోగా, జూనియర్ క్యాడెట్లు తమ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేశారు. పట్టభద్రులవుతున్న క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. ఎన్.సీ.సీ. విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన వీడియో, అలాగే మరపురాని క్షణాలను చిత్రీకరించిన ఆడియో-విజువల్ ప్రజెంటేషన్, ఈ కార్యక్రమానికి గత స్మృతులను జోడించాయి. క్యాడెట్లు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ఆసక్తికరమైన కార్యకలాపాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి. సీనియర్ క్యాడెట్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. అనంతరం గ్రూపు ఫోటో, విందుతో ఈ చిరస్మరణీయ వేడుక ముగిసింది.

# చలివేంద్రం ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ ఇప్ప పెంటా రెడ్డి

**తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు**

**గుమ్మడిదల మున్సిపల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 16 రాష్ట్ర బ్యూరో డా. ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న బస్ స్టాప్ వద్ద కీ.శే. పోతురాజు బాలనర్సయ్య, నర్సమ్మ స్మారకార్థంగా తమ కుమారుడు పోతురాజు సుధాకర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ బాటసారులకు, ప్రయాణికులకు గ్రామ ప్రజలకు పోతురాజు సుధాకర్ సేవలందిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ కాలంలో ఆసుపత్రికి వచ్చే రోగులు, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు దాహార్తి తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాషా, గ్రామ పీఆర్ఓ సంతోష్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల శంకర్, తుడుం ప్రభాకర్, గ్రామ నాయకులు కుమ్మరి వెంకటేష్, భార్గవచారి,విశాల్ గౌడ్, శ్రీశైలం,సాకలి మురళి, రమేష్,పోచయ్య, గ్రామ పెద్దలు శంకరయ్య, బాలరాం, గ్రామ యువకులు నాగరాజు, ప్రభాకర్,సాయి,నరేష్ కుమార్, దానియేలు తదితరులు పాల్గొన్నారు.




# సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**హాజరైన అధికారులు ప్రజా ప్రతినిధులు**

**ప్రజా పాలన --ప్రగతి ప్రణాళికపై సమీక్ష**

**గుమ్మడిదల మండల సర్వసభ సమావేశం నిర్వహణ**

**గుమ్మడిదల మున్సిపల్ వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 16 రాష్ట్ర బ్యూరో డా.ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మండల సర్వసభ సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన గుర్తించి పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం**




గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం,రహదారులు, విద్య, ఆరోగ్యం,వ్యవసాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నదని, వాటి అమలులో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష**

అనంతరం మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులు వివరించగా,అవసరమైన సూచనలు అందించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచులు సమావేశంలో ప్రస్తావించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు.

**అధికారులు,ప్రజాప్రతినిధుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అఖిలేశ్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కానుకుంట సర్పంచ్ పెంటారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను అందజేసిన - ఆవుల రాజన్న

**మెదక్ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్16 జిల్లా రిపోర్టర్ (బి.మహేందర్):** శివ్వంపేట మండలం దొంతి, కొంతన్ పల్లి, దంతన్ పల్లి,ఉసిరిక పల్లి,శభాష్ పల్లి,మల్లుపల్లి, మగ్దూంపూర్,గంగాయిపల్లి, పోతుల బోగూడ,గుండ్లపల్లి గ్రామాల గర్భిణీ స్త్రీలకు సుమారుగా 100 మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్, రాజన్న ఫౌండేషన్ చైర్మన్ ఆవుల రాజిరెడ్డి. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని, గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి శిశువు ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, అవసరమైన వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# రాజ్యసభ సభ్యునికి ఘనంగా సన్మానం

## ప్రజల సంక్షేమంలో కొత్త కోణం చూడబోతున్నాం

## మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 16జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ లో నూతన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.న్యూఢిల్లీలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన కూడా వేం నరేందర్ రెడ్డికి తన శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి, నూతన రాజ్యసభ సభ్యుడిని అభినందించారు.ఈ సన్మానం ద్వారా, స్థానిక



నాయకులు వేం నరేందర్ రెడ్డికి తమ మద్దతును తెలియజేశారు. ఇది ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక కొత్త కోణంగా కనిపిస్తుంది.

# ఎమ్మెల్యే ఇంటి నుంచి సెల్ఫ్ ఎన్యూమరేషన్" కార్యక్రమం

## డిజిటల్ రూపం లో జనగణన తాసిల్దార్ కుమారి





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,16:-** దేశవ్యాప్తముగా జరగనున్న జనగణన - 2027 లో భాగముగా ఈ రోజు ప్రారంభమైన "సెల్ఫ్ ఎన్యూమరేషన్" కాకినాడ రూరల్ మండలం పరిధిలో ఈ రోజు ప్రారంభించబడినది,ప్రారంభ కార్యక్రమములో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు, పంతం వేంకటేశ్వర రావు ( పంతం నానాజీ) కుటుంబ సభ్యుల తో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేయించుట జరిగినది, జనగణన -2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై శాసన సభ్యులు. పంతం నానాజీ మాట్లాడుతూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా ప్రతీ ఇంటి యజమాని ఇంట్లోనే కూర్చొని వారి వివరములు నమోదుచేసుకొనవచ్చునని,నమోదుచేసుకున్న తరువాత వచ్చిన కోడ్ నెంబర్ ను భద్రపరచుకొని, జనాభా గణన ఎన్యూమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి చెప్పడం ద్వారా మన హౌస్ హోల్డ్ టాగింగ్ జరిగి, 2027 సంవత్సరములో జరగబోయే జనగణన ప్రక్రియ సులభతరం గా జరుగుటకు దోహదం చేసినవారు అగునని,కావున అందరూ జనగణనకు సహకరించాలని, ఎవరైనా జనగణనకు ఆటంకం చేపడితే అటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకొనబడునని, ప్రస్తుత జనగణన డిజిటల్ రూపం లో చేయుట వలన జనగణన మరింత సులువుగా మరియు పారదర్శకముగా జరుగునని తెలియచేసినారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ను ఈ నెల ఏప్రిల్ 16 తేదీ నుండి ఏప్రిల్ 30 వ తేదీ వరకు ఈ లాగిన్ ద్వారా చేసుకొనవచ్చునని, సెల్ఫ్ ఎన్యూమరేషన్ పై ఎవరికైనా సందేహములు ఉన్న యెడల తహశీల్దార్ కార్యాలయము, కాకినాడ రూరల్ నందు సంప్రదించవలెనని తెలియచేసినారు. ఈ కార్యక్రమము లో కాకినాడ రూరల్ మండలం తహశీల్దార్, ఎస్.ఎల్.ఎన్. కుమారి , డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్. కళ్యాణ్ చక్రవర్తి, కే.ఎల్. సురేష్ కుమార్, ఏ ఎస్ ఓ చాగంటి శ్రీకాంత్ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మేడి వెంకట దుర్గాభవాని, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల విజయకేతనం





**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,16:-** ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఏపీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల రెసిడెన్షియల్ కాలేజీలను విద్యార్థులు విజయాలు సాధించడం గర్వకారణం అని ఆలమండ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అలమండ చలమయ్య అన్నారు.2025-26 విద్యా సంవత్సరానికి కాకినాడ జిల్లా ప్రభుత్వ కళాశాలలో నెంబర్ వన్ స్థానాన్ని సాధిన ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 82శాతం,ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ 98శాతం సాధించడం ఏలేశ్వరం మండలానికి గర్వకారణమని చలమయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలు మునుపెన్నడు లేనివిధంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యా శాఖ మంత్రి లోకేష్ లకు అభినందనలు తెలిపారు. ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలపోసి చదివిస్తుంటే పేద ప్రజలకు అండగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పిల్లలకు ఉచిత విద్యను అందించడంలో ముందంజలో ఉన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ తన శక్తికి మించి నియోజకవర్గంలో ప్రభుత్వం నుంచి ప్రజలకందాల్సిన సంక్షేమ నిధులను దుర్వినియోగం కాకుండా ప్రజలకు అందించడంలో అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.అలాగే ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు కాలేజీలకు పంపి తమ ధనాన్ని వృధా చేసే కన్నా ప్రభుత్వ స్కూళ్లలో కాలేజీలలో చేర్పించి ప్రభుత్వ పథకాలను పొందాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రాజశేఖర్ , వైస్ ప్రిన్సిపాల్ కె బాబ్జీ, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ కె చంద్ర శారద లకు ఘనంగా సన్మానం అందించారు అనంతరం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అలమండ చలమయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రోజా రమణి, వారి సిబ్బంది,జూనియర్ కాలేజీ సిబ్బంది అనిల్, శివాజీ, మాధవ, కనకరాజు, జ్యోతి, రాజేంద్రప్రసాద్, మోహన్, ఎస్తేరు,అలమండ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాజీ కౌన్సిలర్లు బూరెల సత్తిబాబు,కడెంశెట్టి వాసు, తొండారపు రాంబాబు,బెల్లాన్ని శ్రీను, చిక్కాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీర ప్రాంత భద్రతకు సాగర్ డిఫెన్స్ అవసరం

## దానిని కూడా రాజకీయం చేయడం జగన్‌కే చెల్లింది

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కొల్లు

అమరావతి: వైఎస్ జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్‌కు తల్లి, చెల్లి, రాష్ట్రం, దేశం పట్ల ఎలాంటి బాధ్యతా భావం, భక్తి లేవని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తీర ప్రాంత భద్రతను బలోపేతం చేయడానికి రానున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టును కూడా తరిమేస్తానని జగన్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శత్రు దేశాల నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాజెక్టు అవసరమని ఆయన పేర్కొన్నారు. తీర ప్రాంతంలో తమిళనాడు మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి వచ్చి సమస్యలు సృష్టించడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జగన్ హయాంలో మెరైన్ పోలీసుల గస్తీ బలహీనపడిందని పేర్కొన్నారు. 144 గ్రామాలకు సంబంధించిన గ్రామ కాపుల సమావేశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నం, కాకినాడ, జువ్వలదిన్నెలలో ఫిషింగ్ హార్బర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జెట్టీలు నిర్మించామని తెలిపారు. వైఎస్ఆర్ నుంచి జగన్ వరకూ మత్స్యకారులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. సోంపేట ఘటనలో మత్స్యకారులపై కాల్పులు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఇచ్చే పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచినట్టు తెలిపారు.

# రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి

అమరావతి: ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.



# మార్క్ఫెడ్ ఎండి కలిసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ.విఠల్ రెడ్డి

**ముధోల్ వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 16 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లో సుమారు 60 వేల ఎకరాలలో మక్కా పంటను సాగు చేశారు ప్రైవేట్ ధరకు ప్రభుత్వ ధరకు చాలా వ్యత్యాసం ఉంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులు చాలా నష్టపోతారు ప్రస్తుతం ఏర్పాటు చేసినవి కాకుండా ప్రతి మండల కేంద్రం లో ఈరోజు నుండి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల కేంద్రాలతో పాటు కొన్ని సబ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రాలలో ఏర్పాటు చేస్తాము సోమవారం నుండి ఇతర సబ్ సెంటర్ లు ఏర్పాటు చేస్తాము అని మార్క్ఫెడ్ ఎండి తెలిపారు .

# ప్రేమ వివాహం విఫలమయ్యిందని మనస్థాపంతో డ్రైవర్ ఆత్మహత్య

## కుటుంబాల అభ్యంతరాలే కారణం: ఎస్ఐ జీ. అశోక్



**లోకేశ్వరం వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 16 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామానికి చెందిన యోగేష్ (20) అనే యువ డ్రైవర్, ప్రేమ వివాహం తర్వాత జరిగిన పరిణామాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.పోలీసుల వివరాల ప్రకారం, యోగేష్ తన చుట్టపు బంధువు అయిన షెల్కె నవనీతను గత నెల 25న ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వివాహం అనంతరం కొద్దిరోజులు హైదరాబాద్‌లో గడిపిన ఈ జంట, తిరిగి స్వగ్రామానికి చేరుకున్నారు.అయితే, ఇరు కుటుంబాల నుంచి, ముఖ్యంగా అమ్మాయి కుటుంబ సభ్యుల నుంచి వివాహానికి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గ్రామ పంచాయతీలో జరిగిన పంచాయతీలో అమ్మాయి యోగేష్‌ను నిరాకరించినట్లు సమాచారం. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన యోగేష్, ఈ నెల 5వ తేదీన పురుగుల మందు సేవించాడు.కుటుంబ సభ్యులు వెంటనే యోగేష్‌ను బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో, మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం యోగేష్ మృతి చెందినట్లు లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం




**వజ్రభారతి,స్టేట్,బ్యూరో,ఏప్రిల్,16:-** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తాటిపర్తి సుబ్బారావు జ్ఞాపకార్ధం కుమారులు తాటిపర్తి రవికుమార్,జగన్మోహన్రావు దాతల సహకారంతో గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసుపత్రి చైర్మన్ వాగు రాజేష్ పాల్గొని మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆస్పత్రి ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈరోజు తాటిపర్తి జగన్మోహన్ ఆర్థిక సాయంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు.దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తారని కోరుతున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రమేష్,వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు,బుగత శ్రీను,చల్లంచర్ల నాగేశ్వరరావు,వాగు బద్రిష్,కొత్త దత్తుడు,మణికంఠ,చక్రవర్తి,కంది బుజ్జి,వంకాయల సత్తిబాబు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.



# దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్ధత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది.


# నమిత్ శర్మ... కథ చాలా ఉంది..

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మాదక ద్రవ్యాల పార్టీ జరిగింది ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారిస్తోంది. ఈ క్రమంలో ఈ కేసు కు సంబంధించిన అనేకమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడు నమిత్ శర్మ.. పోలీసులపై కాల్పులకు పాల్పడ్డాడు. నమిత్ శర్మది ఢిల్లీ. ఇతడు ఒక వ్యాపారి. కృత్రిమ మేధ సహాయంతో ఇతడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. హోం శాఖ మంత్రి అమిత్ షా.. ఐసీసీ చైర్మన్ జై షా తో ఫోటోలు దిగినట్టు చూపించాడు. వారితో అత్యంత సన్నిహితమైన సంబంధం ఉందని నమ్మించాడు. రోహిత్ రెడ్డితో పరిచయం పెంచుకున్నాడు. అంతేకాదు, ప్రధానమంత్రి పుట్టిన రోజు వేడుకకు హాజరైనట్టు చెప్పాడు. దానికి సంబంధించిన ఫోటోలను కూడా బయటపెట్టాడు.నమిత్ శర్మ మాటలను పూర్తిగా నమ్మిన రోహిత్ రెడ్డి పలు సంస్థలలో పెట్టుబడులు పెట్టినట్టు తెలుస్తోంది. కేవలం రోహిత్ రెడ్డిని మాత్రమే కాకుండా, ఇంకా చాలామంది ప్రముఖులను అతడు తప్పుతోవ పట్టించినట్టు సమాచారం. ఈ కేసును అనేక విడతలుగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితులు పోలీసులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగా ఉంటున్నారు. దానివల్ల ఈ కేసు విచారణలో జాప్యం జరుగుతోంది.మరోవైపు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ను పోలీసులు విచారించే అవకాశం కనిపిస్తోంది. విచారణ కు హాజరు కావడానికి అతడు గడువు కోరాడు. దీనికి దర్యాప్తు బృందం అంగీకరించింది. ఈ కేసులో అతని పాత్ర గురించి పోలీసులు మరిన్ని విషయాలు తెలుసుకోవాల్సి ఉంది. అది నిర్ధారణ అయిన తర్వాత.. అసలు ఏం జరిగిందనేది వెలుగులోకి వస్తుందని దర్యాప్తు బృందం అధికారులు చెబుతున్నారు.



# నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్

తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో రానున్న ఏడు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, నల్గొండ, సూర్యాపేటతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనూ 42 డిగ్రీల వరకు ఎండ తీవ్రత ఉండనుందని చెబుతున్నారు. మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు తగ్గించుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది.




# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.




# రామాయణ టీజర్

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు. అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

# ఓటిటిలోకి రాధిక తాయ్ కిళవి మూవీ




సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు. ఆ బంగారాన్ని దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే కామెడీ మరియు ఎమోషన్స్‌తో ఈ సినిమా సాగుతుంది.

# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

## ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.






# విమర్శలను పట్టించుకోవడం మానేశా: నిర్మాత కొణిదెల నీహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU